# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 247 పేజీలు - 6 సోమవారం 29 జూలై 2024



**విలేకరులు కావలెను**

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## వచ్చే ఎన్నికల్లోనూ గుండు సున్నే: కేసీఆర్, కేటీఆర్‌లపై రేవంత్ సెటైర్లు



**తొలి అక్షరం/నాగర్‌కర్నూలు జిల్లా, జులై28:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లపై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. నాగర్‌కర్నూలు జిల్లా కొ్ట్ర చౌరస్తాలో కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. జైపాల్ రెడ్డికి పదవులతో గౌరవం రాలేదని.. ఆయన వల్లే పదవులకు గౌరవం వచ్చిందన్నారు.కాంగ్రెస్ అధిష్ఠానానికి ప్రత్యేక తెలంగాణ ప్రాధాన్యతను జైపాల్ రెడ్డి వివరించి ఒప్పించారని గుర్తు చేశారు. 2014లో జైపాల్ రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండేదన్నారు. జులై 31 లోపే రెండో విడత రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరో మూడు రోజుల్లో ముచ్చెర్లలో స్కి యూనివర్సిటీకి శంకుస్థాపన చేస్తామని సీఎం చెప్పారు.కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్, రహదారుల కోసం రూ. 180 కోట్లు మంజూరు చేస్తామన్నారు. ఆమన్‌గల్‌కు డిగ్రీ కాలేజీ మంజూరు చేస్తామని తెలిపారు.కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు హైదరాబాద్ కు నాలుగు లేన్ల రహదారి తెస్తామని, దీనిపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఇప్పటికే మాట్లాడమని సీఎం చెప్పారు. తాను చదువుకున్న తాండ్ర హైస్కూల్ అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మాడుగుల మండల కేంద్రంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు.



## బోనాల ఉత్సవాలు తెలంగాణలోనే ప్రత్యేకం: హర్యానా గవర్నర్

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై28:** ఆషాడమాసం బోనాల ఉత్సవాలలో భాగంగా చార్మినార్ శ్రీ భాగ్య లక్ష్మి, లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయాన్ని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సందర్శించారు. ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు తెలంగాణలోనే ప్రత్యేకం అన్నారు. బోనాలు, బతుకమ్మ పండుగలు మహిళలు అమ్మవారిని ఆదరించే పండుగలన్నారు. పవిత్రమైన భావనతో బోనాలు సమర్పించి భవిషత్తుకు బంగారు బాట వేయాలని, అలాగే జీవితంలో వచ్చే అనేక ఒడిదుడుకులను ఎదుర్కొనే శక్తిని ప్రసాదించాలన్నారు. తెలంగాణ ఇంకా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, పాతబస్తీలో ప్రజలు శాంతి సామరస్యంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

## గోడమీది పిల్లిలా ఎంఐఎం..

● ఎవరు అధికారంలో ఉంటే వారి చెంతకు: కేంద్ర మంత్రి బండి సంజయ్



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై28:** రాష్ట్రంలో ఎంఐఎం గోడమీది పిల్లిలాంటిదని, ఎవరు అధికారంలో ఉంటే వారి చెంతకు చేరుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. అధికారం పోగానే వారితో సంబంధాలు తెంపేసుకుంటుందని విమర్శించారు. పాతబస్తి లాల్‌దర్వాజ బోనాల సందర్భంగా చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ అన్నదమ్ములయ్యారన్నారు. అక్బరుద్దీన్‌ను డిప్యూటీ సీఎం చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారని చెప్పారు. దమ్ముంటే అక్బరుద్దీన్ కొడంగల్ నుంచి పోటీచేయాలని, డిపాజిట్ కూడా రాకుండా చేస్తామన్నారు.కొన్ని ప్రాంతాల్లో బోనాలను అడ్డుకుంటున్నారని, ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూడాలన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలని కోరుకున్నానని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో రాగానే భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తామని తెలిపారు. తాను హిందువుల తరపున పక్కా మాట్లాడుతానని, అయితే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.

## సిటీలో లాల్ దర్వాజ బోనాలకు ప్రత్యేక స్థానం: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై28:** బోనాల పండుగ సందర్భంగా లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయాన్ని ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించారు. ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ లాల్ దర్వాజ అమ్మవారి బోనాలకు హైదరాబాద్ లో ప్రత్యేక స్థానముందన్నారు. అమ్మవారిని దర్శించుకుంటే సకల బాగ్యాలు కలుగుతాయని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయాని, ప్రజలు ప్రగాఢ విశ్వాసంతో ఆరాధిస్తారన్నారు. తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అందరి పై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.



## ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు: భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై28:** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి బోనాల పండుగ ఇది అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. భాగ్యనగర ప్రజలకు భట్టి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల ఉత్సవాల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆయన పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శనం చేసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బోనాల ఉత్సవాలకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. బోనాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లు నిధులు కేటాయించిందన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి తాజా బడ్జెట్‌లో పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని భట్టి తెలియజేశారు. తెలంగాణలో వారసత్వ సంపదను కాంగ్రెస్ ప్రభుత్వం పరిరక్షిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు సామరస్యంగా నివసిస్తున్న నగరం హైదరాబాద్ అని కొనియాడారు. హైదరాబాద్ ను అత్యంత సెఫ్టీ నగరంగా తీర్చిదిద్దుతామని భట్టి స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో యథేచ్ఛగా హత్యలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై28:** రాష్ట్రంలో యథేచ్ఛగా హత్యలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల నిర్వహణలో ప్రభుత్వం,పోలీసులు విఫలయ్యారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా గాడి తప్పాయని, 8 నెలల్లో 500 హత్యలు జరిగాయని తాను అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మర్నాడే హైదరాబాద్‌లో రెండు హత్యలు జరగడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగిస్తున్నదని అన్నారు. హెూం మంత్రిత్వ శాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో జరుగుతున్న నేరాలపై ఇంతవరకు పోలీసులతో సమీక్ష నిర్వహించలేదని పేర్కొన్నారు. హత్యలు, అత్యాచారాలు యథేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వానికి, పోలీసులకు చీమ కుట్టినట్టయినా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల మానప్రాణాలను రక్షించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాల్లో లా అండ్ ఆర్డర్ లేకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. శాంతి భద్రతల నిర్వహణలో సిఎం, పోలీసులు పూర్తిగా విఫలయ్యారని చెప్పడానికి రోజురోజుకూ పెరుగుతున్న నేరాలే నిదర్శమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర మేల్కొని వెంటనే శాంతిభద్రతలను పునరుద్ధరించాలని కోరారు. గత పదేళ్లలో హైదరాబాద్ సహా తెలంగాణ నెలకొల్పిన శాంతి భద్రతల కారణంగా వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. కానీ ఇప్పుడు ఇలాంటి పరిస్థితులు చూస్తే రాష్ట్ర ప్రతిష్టతో పాటు హైదరాబాద్ ప్రతిష్ట కూడా దెబ్బతినే అవకాశం ఉందని వాపోయారు. ఫలితంగా రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులపై ప్రభావం పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంఘ విద్రోహశక్తులపై ఉక్కుపాదం మోపాల్సిన



ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏమాత్రం సరికాదని అన్నారు. సిఎం రాజకీయాలకు అతీతంగా స్పందించి, రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పడంపై దృష్టి సారించాలని కోరుతున్నానని పేర్కొన్నారు.

## ఒలింపిక్స్‌లో భారత్కు తొలి పతకం..

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై28:** ఒలింపిక్స్ 2024లో భారత్ తొలి పతకం గెలుచుకుంది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను భాకర్ కాంస్య పతకం (బ్రాంజ్) గెలుచుకున్నారు.మను 221.7 పాయింట్లు గెలుచుకోగా తొలి 2 స్థానాల్లో నిలిచిన దక్షిణ కొరియా ప్లేయర్లకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ వచ్చాయి. ఒయె జిన్ 243.2 పాయింట్లతో బంగారం, కిమ్ యెజి 241.3 పాయింట్లతో వెండి పతకాలు సాధించారు.

### ప్రధాని మోడీ స్పెషల్ విషెస్

ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్ వేదికగా షూటర్ మనుభాకర్ స్పెషల్ విషెస్ చెప్పారు. 'పారిస్ ఒలింపిక్స్-2024లో భాగంగా దేశం తరపున మొదటి పతకాన్ని గెలుచుకున్నారు. కాంస్య పతకాన్ని సాధించినందుకు అభినందనలు. భారత్ తరపున షూటింగ్లో పతకం సాధించిన తొలి మహిళగా రికార్డుల్లోకెక్కి ఈ విజయం మరింత ప్రత్యేకం,అపురూపమైన విజయం! అంటూ ట్వీట్ చేశారు.



## జైపాల్ రెడ్డి 5వ వర్ధంతికి ముఖ్యమంత్రి ఘన నివాళులు...





**తొలి అక్షరం/హైదరాబాద్, జులై28:** తెలంగాణ సాధన కోసం నిరంతరం తపించి, రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన రాజకీయ దురంధరుడు స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహానాయకుడికి ఘన నివాళులు అర్పించారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో జైపాల్ రెడ్డి స్మారక చిహ్నమైన 'స్ఫూర్తి స్థలం' వద్ద పుష్పాంజలి ఘటించారు. పాలమూరు పల్లె నుంచి ఢిల్లీ దాకా ఎదిగిన తెలుగు రాజకీయవేత్తగా, విలువల వైతాళికుడిగా జైపాల్ రెడ్డి కలకాలం గుర్తుండిపోతారని సీఎం కొనియాడారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి తోపాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, జైపాల్ రెడ్డి కుటుంబీకులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్



**తొలి అక్షరం/హనుమకొండ, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మమునూరు గ్రామం నందు రేగురి శ్రీలత భర్త శ్రీధర్ రెడ్డికి (సీఎంఆర్ఎఫ్ ) ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, కిల వరంగల్ మండల అధ్యక్షులు జన్ను గణేష్, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గంట సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కలకోట్ల భాస్కర్, జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కలకోట్ల రవీందర్, 43వ డివిజన్ యూత్ అధ్యక్షులు కలకోట్ల చిన్న భాస్కర్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీ కోచింగ్ సెంటర్ విపత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ ఆరా

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై28:** హైదరాబాద్ - దేశరాజధాని ఢిల్లీలో ఓల్డ్ రాజేంద్ర నగర్ ప్రాంతంలో గల సివిల్స్ కోచింగ్ సెంటర్ భవంతిని వరద ముంచెత్తడంతో ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరాతీశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌తో మాట్లాడిన సీఎం ఘటన వివరాలు అడిగి, తెలంగాణ వాసులు ఎవరైనా ఉన్నారా? ప్రశ్నించారు. ఈ ఘటనలో తెలంగాణ వాసులు ఎవరూ లేరని తెలిపిన రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్.. మృతుల్లో ఒకరైన తానియా సోని బీహార్ రాష్ట్రానికి చెందిన విద్యార్థిని అని, ఆమె తండ్రి విజయ్ కుమార్ గారు సింగరేణి సంస్థలో సీనియర్ మేనేజర్‌గా మంచిర్యాలలో పని చేస్తున్నారని ముఖ్యమంత్రికి తెలియజేశారు. బాధలో ఉన్న విజయ్ కుమార్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని రెసిడెంట్ కమిషనర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. తానియా సోని మృతదేహాన్ని బీహార్ తరలించడానికి వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకుంటున్నారని, అవసరమైన సహాయం అందిస్తామని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ముఖ్యమంత్రి కి తెలియజేశారు.



# సమాజాన్ని చైతన్య పరిచేది రచయితలే..

- కాయిత వెంకటి 'నేను- నా జీవిత ప్రస్థానం' పుస్తకాన్ని ఆవిష్కరణ
- సమాజంలో అసమానతలు తొలగిన నాడే నవ సమాజ నిర్మాణం
- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి





**తొలి అక్షరం/హనుమకొండ, జూలై 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజాన్ని చైతన్య పరిచేది రచయితలు, మేధావులేనని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ అధికారి డాక్టర్ కాయిత వెంకటి రచించిన 'నేను – నా జీవన ప్రస్తానం' పుస్తకాన్ని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. హనుమకొండ వడ్డేపల్లి రోడ్డులోని పీఆర్ రెడ్డి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి కె. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా సమాజంలో అసమానతలు తొలగలేదని అన్నారు. సమాజం సామాజికంగా పరిణామం చెందినా ఆశించిన ఫలితాలు రాలేదని అన్నారు. ముఖ్యంగా అందరికీ సమానంగా అందాల్సిన విద్యావకాశాలను సైతం డబ్బుతో కొనుగోలు చేస్తున్నారని, తద్వారా నిమ్న వర్గాలు నష్టపోతున్నాయన్నారు. నష్టాల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను మూసి వేస్తున్నదని, దానివలన పేదలు, దళితులు, గిరిజనులే ఎక్కువగా నష్టపోతారని చెప్పారు. అసమానతల సమాజాన్ని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో కాయిత వెంకటి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని స్వయం కృషితో ఉన్నత స్థానానికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కాయిత వెంకటి జీవితానికి సారూప్యత ఉందన్నారు. ఒక పట్టుదలతో ఏదైనా సాధించ వచ్చునని కాయిత వెంకటి నిరూపించారని, ఆయన రచనలు ప్రజలను చైతన్య పరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా





డాక్టర్ గిరిజా మనోహర్ బాబు, నెల్లుట్ల రమాదేవి, డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వరరావు, అరసం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిధి, డాక్టర్ పల్లేరు వీరస్వామి, కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, వెటర్నరీ అధికారి డాక్టర్ యస్. హరినాధ రావు, రచయిత కాయిత వెంకటి దంపతులు, పల్లేరు కళాధర్, పుర ప్రముఖులు, కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత ను అరుణా కీర్తి పతాక పరిచయం చేయగా సభలో పలువురు రచయితలు తమ కవితలను వినిపించారు.

## తెలంగాణ సాంస్కృతిక, వారసత్వ సంపద పరిరక్షణను ప్రజా ప్రభుత్వం బాధ్యతగా...







**తొలి అక్షరం/హైదరాబాద్, జులై28:** హైదరాబాద్‌లోని ప్రసిద్ధ కుతుబ్ షాహీ హెరిటేజ్ పార్క్ పునరుద్ధరణ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆఘా ఖాన్ ట్రస్ట్ ఆఫ్ కల్చర్, సహకారంతో ఈ పునరుద్ధరణ ప్రాజెక్ట్ చేపట్టారు. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్ షాహీలు.. ఇలా వేల ఏండ్ల పాటు ఆయా రాజ్యాలు తెలంగాణపై తమదైనా ప్రత్యేక సాంస్కృతిక ముద్రను వేశాయని ముఖ్యమంత్రి అన్నారు. వీటితో పాటు వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, అలంపూర్ దేవాలయాలు వంటివి వాస్తు అద్భుతాలకు మన తెలంగాణ నిలయంగా ఉందని గుర్తుచేశారు. శతాబ్దాలుగా హైదరాబాద్ నగరం 'గంగా–జమునా తెహజీబ్'గా బహుళ జాతులు, సంస్కృతుల మేళవింపుతో సామరస్యాన్ని, సహజీవనాన్ని చవి చూసిందని, ఈ సాంస్కృతిక వారసత్వం మనల్ని సగర్వంగా ఉంచుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. కుతుబ్ షాహీ హెరిటేజ్ పార్క్ పరిరక్షణలో ఏakdn వారి సహకారానికి, ఉదారతకు తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ ప్రజల తరఫున ముఖ్యమంత్రి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్, ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కాదు.. ఆయన జేజీఆర్: ఉత్తమ్ కుమార్ రెడ్డి సెటైర్లు



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై28:** కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కేటీఆర్ మళ్లీ అనాలోచితంగా మాట్లాడారని మండిపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కక్కుర్తి పడి, ప్రాజెక్టులు కట్టారని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ చర్యలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారని ఉత్తమ్ తెలిపారు. బీఆర్ఎస్ నాసిరకం ప్రాజెక్టులు కట్టడం వల్లే లోపాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. కేటీఆర్ తన పేరును జోసెఫ్ గోబెల్స్ రామారావు(జేజీఆర్)గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. ప్రతిసారీ అసత్యపు మాటలతో జనాన్ని నమ్మించాలని చూస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవం ఎంటో ప్రజలందరికి తెలుసని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రతిరోజు సమీక్షలు జరుపుతున్నామని యుద్ధ ప్రాతిపదికన నిర్మిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏటా ఆరు నుంచి ఆరున్నర లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు కోసం కృషి చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నీటిపారుదల శాఖ బడ్జెట్‌పై కొంత స్పష్టత రావటం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో నీటిపారుదల శాఖ రూ.10,820 కోట్ల పనులపై ఖర్చుకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ పనులపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజినీర్ల అందరితో సమీక్షించామన్నారు. వర్షాకాలం కాబట్టి నీటిపారుదల శాఖకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులపై తీసుకోవాల్సిన జాగ్రతలపై చర్చించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నీటిపారుదల విషయంలో స్పష్టమైన వైఖరీతో ఉన్నామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. దెబ్బతిన్న ప్రాజెక్టుల మరమ్మతులకు నిపుణుల సలహాలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. నిర్మాణంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీళ్లిస్తామని తెలిపారు.

## పెరిగిన ధరలు, క్షీణించిన శాంతి భద్రతలు.. కర్ణాటక ప్రభుత్వంపై మండిపడ్డ నిర్మలా



**తొలి అక్షరం/ బెంగళూరు, జులై28 :** కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వంపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ద్రవ్యోల్బణం పెరిగిందని ఆరోపించారు. శాంతి భద్రతలు క్షీణిస్తుస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కారణంగా కర్ణాటకకు అన్యాయం జరిగిందని సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ తాజాగా స్పందించారు. ఇంధనం, పాలు, స్టాంప్ డ్యూటీ ధరలను పెంచడంతో పాటు మూలధన వ్యయం తక్కువ ఉండడం వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. "జాతీయ సగటు కంటే కాంగ్రెస్ నేతృత్వంలో కర్ణాటకలో ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. జూన్ 2023– జూన్ 2024 మధ్య ద్రవ్యోల్బణం జాతీయ సగటు 5.4శాతంగా ఉంటే.. కర్ణాటకలో మాత్రం అది 6.1శాతంగా ఉంది" అని మీడియా సమావేశంలో వెల్లడించారు. భాజపా, కాంగ్రెస్ పాలనల మధ్య వ్యత్యాసాలను వివరిస్తూ విమర్శలు గుప్పించారు. జూన్ 2022– మే 2023 మధ్య కాలంలో కర్ణాటకలో ద్రవోల్బణం జాతీయ సగటు (6 శాతం) కంటే తక్కువగా (5.39 శాతం) ఉంది.. కానీ, కాంగ్రెస్ హయాంలో విపరీతంగా పెరిగిపోయిందన్నారు. "రెవెన్యూ లోటు చాలా ఎక్కువగా ఉంది. మూలధన వ్యయం జరగట్లేదు. క్యాపిటల్ కోసం వెచ్చించకపోతే రాష్ట్రంలో ఉపాధి కల్పన కష్టమే. నిరుద్యోగ సమస్య పెరిగేందుకు దారి తీసే అవకాశం ఉంది" అని హెచ్చరించారు.

## కేంద్ర పథకాలను అమలు చేయాల్సిందే.. బీజేపీ పాలిత రాష్ట్రాలకు మోడీ టాస్క్




**తొలి అక్షరం/ బెంగళూరు, జులై28 :** ప్రధాని నరేంద్ర మోడీ సహా బీజేపీ అగ్రనేతలు ఆదివారం వరుసగా రెండో రోజు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై లోతుగా చర్చించారు. 13 బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 15 మంది డిప్యూటీ సీఎంలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్డీయే పాలిత రాష్ట్రాల ఉప ముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, 'అభివృద్ధి చెందిన భారతదేశం' లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య ఉమ్మడి సమన్వయంపై ప్రధాని మోడీ ఉద్ఘాటించారు. ఈ ముఖ్యమైన సమావేశంలో అయిదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధించడంపై చర్చించారు. దీంతో పాటు నూతన విద్యా విధానంపై మాట్లాడారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా హాజరై ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. అదే సమయంలో.. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా తమ రాష్ట్రాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పథకాలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు. రెండు రోజుల 'ముఖ్యమంత్రి మండలి' శనివారం ప్రారంభమైన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పేద సంక్షేమ పథకాలను తారుమారు చేయరాదని, పథకంలో ఎలాంటి తగ్గింపు చేయరాదని లేదా ఏమీ జోడించకూడదని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. ఉదాహరణకు, ప్రధాన మంత్రి అన్న యోజన కింద, కేంద్ర ప్రభుత్వం ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి 5 కిలోల ధాన్యం ఇస్తోంది, అప్పుడు అంత ధాన్యం ఇవ్వాలి. ఇందులో ఏ ఆహార పదార్థాన్ని పెంచకూడదు, తగ్గించకూడదు. **ప్రధాని మోదీ ఈ టాస్క్..** కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆయా రాష్ట్రాల్లో 100 శాతం అమలు చేయాలని, కానీ కేంద్ర ప్రభుత్వ పథకాల్లో ఎలాంటి మార్పులు చేయవద్దని బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులకు ప్రధాని మోడీ సూచించారు. ప్రభుత్వం పథకాలను నిశితంగా పరిశీలించి.. ప్రజలపై దాని ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సిద్ధం చేస్తుందని, అందుకే అందులో ఎలాంటి మార్పులు చేయరాదని ప్రధాని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విస్తృతంగా వ్యాప్తి చెందేలా చూడాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. వీటిని సుపరిపాలనకు ఉదాహరణలుగా చూపాలన్నారు. సమాజంలోని వివిధ వర్గాలకు, ముఖ్యంగా పేదలకు సహాయం చేసేందుకు బీజేపీ పాలిత ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను ప్రధాని ప్రస్తావించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి మండలి సమావేశానికి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ (ఉత్తరప్రదేశ్), సిఎం హిమంత బిస్వా శర్మ (అస్సాం), సిఎం భజన్‌లాల్ శర్మ (రాజస్థాన్), సిఎం మోహన్ చరణ్ మాఝీ (ఒడిశా)తో పాటు మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్, గోవా, హర్యానా, మణిపూర్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

## విడిపోయిన భార్యాభర్తల్ని కలిపిన హ్యూమన్ రైట్స్



**తొలి అక్షరం/మరిపెడ,జూలై28:** హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ చైర్మన్ చేనుపాటి శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి నందన్ నరసింహులు ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా ప్రెసిడెంట్ కొలగాని కృష్ణవేణి దగ్గరకు తణుకు పట్టణానికి చెందిన రెడ్డి నాగలక్ష్మి పెంటపాడు మండలం రెడ్డి నారాయణరావు భార్య భర్తలు ఇద్దరి కి మనస్పర్ధలు వచ్చిన కారణంగా మూడు సంవత్సరాలుగా విడివిడిగా ఉంటున్నారు. ఎవరింట్లో వారు ఉంటున్నారు.వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కృష్ణవేణి పెంటపాడు మండలం ప్రెసిడెంట్ జారపాటి భాస్కర రావుని సంప్రదించి,ఊరు పెద్దల సమక్షంలో భార్యాభర్తలిద్దరిని ఒకటి చేయడం జరిగింది.అందుకు వారిరువురూ కూడా హెచ్ఆర్సిఐ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరకట్టను తవ్వడం వలన ముంపుకు గురిఅయ్యే ఉంది

**- స్థానిక ఎమ్మార్వోకి ఫోన్ చేసి సమస్యను వివరించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు**





**తొలి అక్షరం/మరిపెడ,జూలై28:** వేమూరు నియోజక వర్గం భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామం లో గల కృష్ణా నదికి ఆనుకుని ఉన్నటువంటి కరకట్ట కోతకు గురయ్యి ప్రమాదంలో ఉంది గత రాత్రి కట్టకి గండికి జేసిబి లతో ర్యాంపులు పెడుతూ జేసిబి తో కట్టని తొవ్వుతున్న కారణంగా వరద వచ్చినప్పుడు ప్రమాదం పొంచి ఉంది.దిగున ఉన్నటువంటి ఇళ్లన్నీ ముంపుకి గురవుతాయి అని ప్రజలందరూ పొలాల్లోకి కరకట్ట గండి కొట్టి దారి వేస్తున్న వారికి అడ్డుపడ్డారు.ఈ విషయాన్ని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా బాపట్ల జిల్లా వెల్ఫేర్ సెక్రెటరీ మురాల వాసు వద్దకు సమస్యను తీసుకురాగా స్థానిక తహశీల్దార్ కి ఫోన్ చేసి కట్టను పరిశీలించి గ్రామాలను ప్రమాదాలకు గురి కాకుండా కాపాడవలసిందిగా కోరడం జరిగింది.తహశీల్దార్ ఈ విషయం మీద స్పందించి సంబంధిత అధికారులకు తెలియపరచి కరకట్ట పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా బాపట్ల జిల్లా వెల్ఫేర్ సెక్రెటరీ మురాల వాసు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చేయి చేయి కలిపి.. మిత్రుని కుటుంబానికి భరోసా కల్పించారు

**- కలిసి చదువుకున్నారు ..కష్టాల్లో అండగా ఉన్నారు**

**- స్నేహితుని కుటుంబానికి 25వేల ఆర్థిక సాయం**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై28:** నర్సింహులపేట మండల కేంద్రంలోని లోక్య తండా గ్రామపంచాయతీ శివారు పాండ్య తండాకు చెందిన గుగులోత్ సుదర్శన్ అకాల మరణంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న తమ పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.25 వేల రూపాయలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ... చిన్న వయసులో మిత్రుడిని కోల్పోవడం బాధాకరమన్నారు.స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దోమల యాదగిరి,గుగులోతు తిరుపతి,భారీ లక్ష్మీనర్సు,పొన్నం సురేష్,రావుల యాకయ్య, కొండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి,కొంపెల్లి నరేష్, ఆకుతోట సతీష్,కొండ బత్తిని కిరణ్,నిమ్మల నరేష్, పొన్నం శ్రీకాంత్, భారీరమేష్, శంకర్,జంపయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## శభాష్.. మానుకోట పోలీస్

**● ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సామాజిక రుగ్మతలను రూపు మాపడమే కాదు ● మానవీయ కోణాన్ని ఆవిష్కరించడంలో మాకు మేమే సాటి ● అని నిరూపిస్తున్నారు మానుకోట జిల్లా పోలీస్‌లు,ఎస్పీ**







**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై28:** జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రాంనాథ్ కేకన్ తన మార్కు చూపిస్తూ జిల్లాలో గుడుంబా,నల్ల బెల్లం,గంజాయి సాగు రవాణాపై ఉక్కుపాదం మోపుతూ అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నారు.జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ ప్రమాదాల బారిన పడి అమాయక కుటుంబాలు రోడ్డున పడటం తో చలించిన ఎస్పీ రోడ్ల మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు.దీన స్థితి లో వున్నా రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు,ఇతర సామాగ్రి, అటవీ ప్రాంత యువకులు కి వాలీ బాల్,క్రికెట్ కిట్స్ అందివ్వడం లాంటి సామజిక కార్యక్రమాలు చేస్తు కమ్యూనిటీ పోలీసింగ్ చేస్తూ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతూ మానవీయతను చాటుకుంటున్నారు.అసాంఘిక కార్యకలపాల పై దృష్టిని కేంద్రీకరించే పోలీస్ బాస్ కు నర్సింహుల పేట మండలం లోనిపెద్ద నాగారం గ్రామానికి చెందిన అంధత్వం గల వ్యక్తి దీనస్థితి నీ గురించి స్థానిక ఎస్సై గంద్రతి సతీష్ ద్వారా విషయాన్ని తెలుసుకున్నారు.ఎస్పీ ఆదేశాలతో తన సిబ్బందితో కలిసి పెద్ద నాగారం గ్రామానికి చేరుకుని వ్యక్తి దీనస్థితి నీ చూసి చలించిన ఎస్సై తక్షణ సహాయంగా కొన్ని నిత్యావసర వస్తువులను అందించడం తో పాటు బాధితుడికి ఉండటానికి ఇల్లు లేని విషయాన్ని ఎస్పీ దృష్టికి ఎస్ ఐ తీసుకెళ్లారు.స్పందించిన ఎస్పీ ఇంటి నీ నిర్మించి ఇచ్చే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు..తన వంతుగా సహాయం చేయడం తోపాటు..నర్సింహుల పేట స్టేషన్ సిబ్బంది,కొంత మంది దాతలను ముందుకొచ్చేల చేశారు.ఎస్పీ సహాయ సహకారాలతో పాటు,దాతల సహకారంతో ఇంటి నిర్మానాన్ని పూర్తి చేసారు.స్వయంగా పెద్ద నాగారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులు చేస్తున్న గృహ ప్రవేశానికి హాజరయ్యి తమ సహకారం ఆ కుటుంబానికి ఏళ్ల వేళలా ఉంటుందని భరోసా కల్పించారు.మానవీయ కోణంలో స్పందించి సహాయం అందించడంలో తోడ్పాటు ఇచ్చిన జిల్లా ఎస్పీకి బాధిత కుటుంబంతోపాటు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి సురేష్,సిఐ సంజీవ్,స్థానిక ఎస్సై సతీష్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్, సీనియర్ నాయకులు టేకుల యాదగిరి రెడ్డి,గ్రామ ప్రజలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కందగట్ల సోమశేఖర్ జన్మదిన వేడుకలు








**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ)జూలై28:** లయన్స్ క్లబ్ ఆఫ్ వినాయక ఫ్రెండ్స్ తొర్రూర్ చార్టర్ ప్రెసిడెంట్ లయన్ కందగట్ల సోమశేఖర్ 56వ జన్మదిన సందర్భంగా ఎల్ వై ఆర్ గార్డెన్ రోడ్ లో కేక్ కటింగ్ అల్పాహార వితరణ, గో-సేవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వపు గవర్నర్ గౌరవనీయులైన డాక్టర్ రాజేందర్ రెడ్డి,జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ రేవూరి వెంకన్న,జోనల్ చైర్మన్ లయన్ రేవూరి శ్రీదేవి, ప్రెసిడెంట్ పద్మం యాదగిరి,సెక్రెటరీ చిలకమారి రామచంద్రయ్య,ట్రెజరర్ తల్లాడి హీరాదర్ ల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వినాయక ఫ్రెండ్స్ సభ్యులందరూ హాజరై జన్మదిన వేడుకలను చాలా ఘనంగా జరుపుకోవడమైనది.అదేవిధంగా 50 మొక్కలను తొర్రూర్ నుండి అమ్మాపురం వెళ్ళు రోడ్డు మార్గంలో మొక్కలు నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ బుధారపు శ్రీను, వనం మోహన్,క్లబ్ సభ్యులు రేవూరి శ్రీధర్,కొండ్లె ఉమేష్,బిజ్జాల సోమన్న,ఆడెపు స్వామి,కోటసతీష్, రేవూరి శ్రీధర్,బైరు సతీష్,చిలక మారి భాస్కర్, కూరపాటి జగన్,ప్రజాపతి సర్వన్ లాల్,మార్గం హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనమంచి గౌరీ శంకర్ జి 18 మెమోరియల్ లెక్చరర్భారత రాజ్యాంగం లో దాచబడిన వాస్తవాలు..






**తొలి అక్షరం/తార్నాక,జూలై28:** జనమంచి గౌరీ శంకర్ జి 18 మెమోరియల్ లెక్చరర్ "భారత రాజ్యాంగం లో దాచబడిన వాస్తవాలు" అనే అంశం పేరిట తార్నాకలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్లో ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు అడ్వకేట్ మౌనిక ఆరోర విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జన మంచి గౌరీ శంకర్ ఏబీవీపీకి చేసిన సేవల్ని కొనియాడారు . గౌరవజీతోనే పూర్తి సమయ కార్యకర్త వ్యవస్థ, ఏబీవీపీలో కార్యపద్ధతి అదేవిధంగా కార్యకర్త శిక్షణ తరగతులను ఏబీవీపీ లో ఆయనే ప్రారంభించేసి చేశారని ఆయనతో పని చేసినటువంటి నన్నూరి రామిరెడ్డి తెలిపారు. ముఖ్య అతిథి సుప్రీంకోర్టు అడ్వకేట్ మౌనిక ఆరొర మాట్లాడుతూ మనమందరం భారత్ మాతాకీ జై కార నినాదాలు చేస్తాము అది ఎప్పుడు జై కాల ధనించిందంటే రామజన్మభూమి సుప్రీంకోర్టులు తీర్పు వచ్చినప్పుడు సిటిజెన్ అమెండ్మెంట్ యాక్ట్, ఆర్టికల్ 370 రద్దయినప్పుడు నిజంగా భారత్ మాతకి జయ ద్వనాలు కలిగించాయి. . త్రిపుల్ తలాక్ అది చేసి అన్ని మతాల్లో మహిళలు సమానమే అని భారత రాజ్యాంగం నిరూపించింది అని ఆవిడ సెలవిచ్చారు. విశిష్ట అతిథి పాశం నర్సిరెడ్డి మాట్లాడుతూ ఐఐటీలో చదువుకున్న తను విదేశాల్లో ఉద్యోగం చేస్తూ భారతదేశానికి ఉన్న ప్రేమతో తిరిగి వచ్చి సేవ చేయాలన్న సంకల్పంతో వచ్చి కంపెనీ నెలకొల్పి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నాను. అంటే కేవలం భారతదేశం మీద ఉన్న ప్రేమ మాత్రమే రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలి. రాజ్యాంగంలోని 4 అంగాలు పనిచేసినప్పుడే ప్రభుత్వం నడుస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి హైదరాబాద్ మహానగర కార్యదర్శి శ్రీకాంత్ ఈ కార్యక్రమానికి అద్భుత వహించగా అధ్యక్షత వహించగా ఏబీవీపీ నగర అధ్యక్షుడు రావుల కృష్ణయ్య వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనివర్సిటీల నుంచి విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బోనాల పండగ

**- కిటకిటలాడిన ఆలయాలు**







**తొలి అక్షరం/హైదారాబాద్,జూలై28:** హైదారాబాద్ లో బోనాల పండగను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. బల్కం పేట ఎల్లమ్మ ఆలయం ఆదివారం బోనాల తో కిక్కిరిసి పోయింది.మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ ఏడు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైనట్టు ఆలయ చైర్మెన్ సాయిబాబా గౌడ్ తెలిపారు.మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరై అమ్మవారి పూజలో పాల్గొన్నట్లు చైర్మెన్ తెలిపారు.ప్రతి రోజు నిత్యాన్నదానం కూడా ఏర్పాటు చేశామన్నారు.పక్కనే గల రేణుఖ ఎల్లమ్మ ఆలయం భక్తులతో కిటకిటలాడింది.పది వేల మందికి పైగా భక్తులు హాజరైనట్టు చైర్మెన్ కాసాని జగదీశ్వర్ తెలిపారు.కాసాని హేమంత్ చుట్టు ప్రక్కల మహిళకు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు.సికింద్రాబాద్ లోని ఎస్,డి రోడ్డు ప్రాంతంలో రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మహిళలు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.సుమారు మూడు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చైర్మెన్ భోగ యాదగిరి.భోగ శ్రీనివాస్ లు తెలిపారు.భోగ అనిల్ కుమార్.సుందర నాయుడు. అమ్మవారి పూజలో పాల్గొన్నారు.చిలకలగూడలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో భోనాలతో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద మంత్రాలు చదివారు. బేగం పేట.అమీర్ పేట్.సనత్ నగర్ ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి.

# ఏసిరెడ్డి నర్సింహారెడ్డి సేవలు మరువలేనివి

**- సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి**

**తొలి అక్షరం/సిద్దిపేట జిల్లా,జూలై28:** సిద్దిపేట జిల్లా జనగామ మాజీ ఎమ్మెల్యే ఏసిరెడ్డి నర్సింహారెడ్డి సేవలు మరువలేనివని. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ఏసిరెడ్డి నర్సింహారెడ్డి, 33వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసి రెడ్డి నర్సింహారెడ్డి, జీవితం ప్రజలకు స్ఫూర్తిదాయకమని చిన్నతనం నుండి విప్లవ భావాలకు ఆకర్షితుడై ఆంధ్ర మహాసభలో చేరి నాడు ఆలేరులో జరిగిన ఆంధ్ర మహాసభ




పై పోలీసులు జరిపిన కాల్పుల్లో తన తొడ నుండి తూటా బయటికి వెళ్లిన జనక లేదన్నారు. అప్పటినుండి సిపిఎం పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజల కోసం తన జీవితాన్ని మొత్తం ప్రజాసేవకు అంకితం చేస్తూ పెళ్లి కూడా చేసుకోకుండా గడిపిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారని. ఈ ప్రాంతంలో వేల ఎకరాల భూములను భూస్వాముల నుండి స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచిపెట్టిన గొప్ప నాయకుడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండి షఫీ, నాయకులు పిడిశెట్టి సాయిలు, చిలక యాదగిరి, బాబు, సూర కనకరాజు, యాదగిరి, యాదయ్య, మురళి, ఎండి సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

---

# రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ మీద ధర్మ సమాజ్ పార్టీ

**- (డిఎస్పి) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు ర్యాగట్ల చందు**

**తొలి అక్షరం/సిద్దిపేట జిల్లా,జూలై28:** సిద్దిపేట జిల్లా"బుద్ధి లేని బడ్జెట్ ఇది గుద్ది సంపండి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని.ముడు కోట్ల మంది( బీసీ ఎస్సీ ఎస్టీ ) ప్రజల పై చిల్లర పైసలు ఇసిరేసినట్టు ఉంది ఈ బడ్జెట్ కథ.90%( బీసీ ఎస్సీ ఎస్టీ ),స్టేటపేద ప్రజలను విముక్తి చేయగలిగేది విద్య ,వైద్యం,ఉపాధి" రంగాలు కదా! మరి ఈ మూడింటికి కేటాయించిన బడ్జెట్ చూస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి, సిగ్గు,శరం ఈ మూడు లేవని నిర్ధారణ ఐయ్యింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఏదో విప్లవం వచ్చి పడుతుందని ( బీసీ ఎస్సీ ఎస్టీ )అమాయక ప్రజల్ని మాయ చేసి ఓట్లు దండుకొని చివరికి ఈ బడ్జెట్ లో "చిప్ప" చేతికి ఇచ్చారు. "చేతి" గుర్తు కే ఓటేసేటట్టు "చిప్" ని మా మెదడ్లో పెట్టారు.ఈ తెలంగాణ ప్రభుత్వానికి.మూడు కోట్ల మంది ( బీసీ ఎస్సీ ఎస్టీ )ప్రజలు రోజూ తమ రక్తం ధారబోసి వేల కోట్లు పన్నులు కడుతున్నారు. మా ప్రజలు ఒక్క ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ద్వారా తాగే సారా పైసలే 30 వేల కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వానికి కడుతున్నారు (పన్నుల రూపంలో).మరి ఇలాంటి ప్రజలకు రాజ్యంలో వాటా ఇవ్వకపోతే ఇవ్వకపోయిన్రు కనీసం జీవితం బాగుపడటానికి "అభివృద్ధి సంక్షేమ" చర్యలైనా చేపట్టాలి కదా ..?మా( బీసీ ఎస్సీ ఎస్టీ) పిల్లలు చదివే కూలిపోయే స్కూల్స్ కి, హాస్టల్స్ కు బడ్జెట్ ఏది..?మా( బీసీ ఎస్సీ ఎస్టీ ) ప్రజలు సచ్చిపోయే ఆసుపత్రు లకు బ్రతికే బడ్జెట్ ఏది..?మా ( బీసీ ఎస్టీ ఎస్సీ )లకి సరైన ఉద్యోగ–ఉపాధి ఏది..?ఈ బడ్జెట్ లో "భూమి"లేని పేదలకు ఎందుకు భూమిని పంచరు..? అర్హులైన మా ప్రజలందరికీ కొంపలెందుకు కట్టరు ? అలాంటప్పుడు మా నుండి వేల కోట్ల పన్నులు తీసుకోవడం బంద్ చేయండి. మా ప్రజల పై చిల్లర పైసలు విసిరేసినట్టుగా ఉంది ఈ బడ్జెట్. ఈ చిల్లర పైసలతో మాకు సావు తప్ప బ్రతుకులేదు. అందుకని... ఈ సంవత్సరంలో.మాకు తిండి లేక, మాకు వైద్యం లేక సచ్చే సావులకి ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే



కారణం. అంటే రాబోయే మా మరణాలన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హత్యలే అనీ "ధర్మ సమాజ్ పార్టీ " ప్రకటిస్తుంది.ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో ఖతం చేస్తాం అని ( డి ఎస్ పి )నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,మండల అధ్యక్షులు దీపక్ రాజ్,ఉపాధ్యక్షులు రవి మండల నాయకులు దయాకర్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు..

---

# అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**- ఎమ్మెల్యే అరెకెపూడి గాంధీ**

**తొలి అక్షరం/కూకట్‌పల్లి,జూలై28:** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, వారి సతీమణి శ్యామలదేవి .కుమారుడు పృథ్వి గాంధీ, కోడలు భార్గవి గాంధీ తదితరులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా



కృషి చేశానని ,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారు వైభవంగా జరుపుకునేల కృషి చేస్తున్నారు అని తెలిపారు. తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని ఎమ్మెల్యే కొనియాడారు.బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, ప్రజలకు



ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కల్పిస్తూ ప్రశాంత వాతావరణం కల్పించామని, బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేల అన్ని ఏర్పాట్లను చేశామని, బోనాల పండుగ మంచి ప్రశాంత వాతావరణంలో జరిగేవిదంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ ముదిరాజు ,నాయినేనీ చంద్రకాంత్ రావు ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, చంద్రమోహన్ సాగర్, కుమార్,పరమేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు గుళ్ళు అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ సునీత చంద్రశేఖర్ యాదవ్

**తొలి అక్షరం/మల్కాజ్గిరి,జూలై28:** బోనాల పండగ పురస్కరించుకొని ఆదివారం మౌలాలి డివిజన్ పరిధిలో ని గాంధీనగర్ , చందా బాగ్ , ఆలయాలలో అమ్మవారి ని,నేరేడుమెట్ లోనే మూడు గుళ్ళ నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారిని మౌలాలి కార్పొరేటర్ దంపతులు గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ,బండ మహేష్. ఆలయ కమిటీ సభ్యులు ఈ దంపతులను ఘనంగా సన్మానించారు.



# మూడు గుండ్ల అమ్మవారి దర్శనం: కార్పొరేటర్ శ్రావణ్

**తొలి అక్షరం/మల్కాజ్గిరి,జూలై28:** ఆషాడ మాసం ఆదివారం మల్కాజిగిరిలోనే పలు దేవాలయాలలో అమ్మవారిని కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేరేడుమెట్లో నే మూడు గుళ్ళు అమ్మవారు . కట్ట మైసమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. మూడు గుళ్ళు ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ శ్రావణ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఆనంద్ ,సంతోష్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై28:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో ఆదివారం పర్యటించారు కూసుమంచి మండలం పాలేరులో డ్రెయినేజీల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన జుజ్జుల్ రావు పేటలో తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా గ్రామాల వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు.కూసుమంచి లోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటితో పాటు పాల్గొన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ,తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండా గ్రామానికి చెందిన రోజా వైఫ్ ఆఫ్ నెహ్రూ కు చావా శిరామకృష్ణ చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.అనంతరం రెడ్ చాయిస్ అకాడమీ ఖమ్మం వారిచే నిర్వహించబోతున్న పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక ఉచిత కోచింగ్ క్యాంప్ పోస్టర్ను మంత్రి పొంగులేటి తో పాటు ఆవిష్కరణలో పాల్గొనటం జరిగింది.

# గిరిజన కార్పోరేషన్ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై28:** గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కు మండల కాంగ్రెస్ నేతలు ఘనంగా సన్మానించారు.ఆదివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కో కోపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ గా నియమితులైన తేజవత్ బెల్లయ్య నాయక్ ను శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్,ఎస్టీ సెల్ నెల్లికుదురు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొలం దుక్కిలో ఫిట్స్‌తో యువకుడు మృతి

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూలై28:** వరి పొలం దుక్కిలో వరి నారు కట్టలు విసిరి వేస్తుండగా ఫిట్స్ వచ్చి యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది.పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన కుమ్మరి కుంట్ల సైదులు 42 సంవత్సరాలు ఆదివారం ఉదయం బచ్చోడు గ్రామానికి చెందిన పులిపలుపుల సుధాకర్ కు వరి పొలం దుక్కిలో వరి నారు వేయుటకు కూలి పనులకు వెళ్ళగా కుమ్మరి కుంట్ల సైదులుకు ఫిట్స్ రావడంతో వరి పొలం దుక్కిలోనే మృతి చెందాడు మృతునికి భార్య కుమార్తె సుజాత కుమారుడు సురేందర్ కలరు మృతుని భార్య ఫిర్యాదు మేరకు తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## షూటింగ్‌లో తొలి పతకం.. చరిత్ర సృష్టించిన మను భాకర్

పారిస్ ఒలింపిక్స్‌లో భారత షూటర్ మను బాకర్ చరిత్ర సృష్టించింది. విశ్వ వేదికపై తొలి పతకం అందించి యావత్ భారతావనిని సంబురాల్లో ముంచెత్తింది. ఆదివారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ ఫైనల్లో బాకర్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం కొల్లగొట్టింది.దాంతో, షూటింగ్ విభాగంలో తొలి మెడల్ గెలుపొందిన మొదటి మహిళా షూటర్‌గా బాకర్ రికార్డు నెలకొల్పింది. ఒలింపిక్స్ ప్రారంభమైన మూడో రోజుఎట్టకేలకుభారత్ విశ్వ క్రీడల్లో పతకాల ఖాతా తెరిచింది.



## బెన్ స్టోక్స్ టీ20 బ్యాటింగ్.. వెస్టిండీస్‌పై ఇంగ్లండ్ ఘన విజయం!

సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌ను ఇంగ్లండ్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఆదివారం ముగిసిన మూడో టెస్ట్‌లో ఇంగ్లండ్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది.వెస్టిండీస్ విధించిన 82 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఇంగ్లండ్ 7.2 ఓవర్లలోనే చేధించింది.ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్(28 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57 నాటౌట్) టీ20 తరహా బ్యాటింగ్‌తో చెలరేగి ఇంగ్లండ్ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు. మరో ఓపెనర్ బెన్ డక్కెట్(16 బంతుల్లో 4 ఫోర్లతో 25 నాటౌట్) కూడా వేగంగా పరుగులు చేశాడు.అంతకుముందు 33/2 ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 52 ఓవర్లలో 175 పరుగులకు కుప్పకూలింది. మైకిల్ లూయిస్(95 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57), కెవెమ్ హెూడ్జ్(76 బంతుల్లో 7 ఫోర్లతో 55) హాఫ్ సెంచరీలతో రాణించారు.ఇంగ్లండ్ బౌలర్లలో మార్క్ వుడ్(5/40) ఐదు వికెట్లతో చెలరేగగా.. గస్ అట్కిన్సన్(2/28) రెండు వికెట్లు తీసాడు. క్రిస్ వోక్స్, షోయబ్ బషీర్, బెన్ స్టోక్స్ తలో వికెట్ దక్కించుకున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 75.1 ఓవర్లలో 282 పరుగులకు కుప్పకూలింది.



## అందుకే ఫైనల్లో ఓడాం: హర్మన్‌ప్రీత్ కౌర్

అనవసర తప్పిదాలతోనే మహిళల ఆసియాకప్ 2024 ఫైనల్లో ఓటమిపాలయ్యామని టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తెలిపింది. టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చిన తాము కీలక ఫైనల్లో మాత్రం దారుణంగా విఫలమయ్యామని అసహనం వ్యక్తం చేసింది.ఆదివారం జరిగిన ఫైనల్లో శ్రీలంక 8 వికెట్ల తేడాతో టీమిండియాను చిత్తు చేసింది. ఈ గెలుపుతో తొలిసారి ఆసియా కప్ టైటిల్‌ను ముద్దాడింది. ఈ మ్యాచ్‌లో ముందుగా ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 165 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన(47 బంతుల్లో 10 ఫోర్లతో 60) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. రిచా ఘోష్(14 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 30), జెమీమా రోడ్రిగ్స్(16 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 29) ధాటిగా ఆడారు.శ్రీలంక బౌలర్లలో కవిషా దిల్ హరి రెండు వికెట్లు తీయగా..సచిని, చమరి ఆటపట్టు, పరబోధని తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన శ్రీలంక 18.4 ఓవర్లలోనే 2 వికెట్లకు 167 పరుగులు చేసి ఘన విజయం సాధించింది.కెప్టెన్ చమరి ఆటపట్టు(43 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61), హర్షితా సమరవిక్రమా(51 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 69 నాటౌట్) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. కవిషా దిల్‌హరి(16 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 30 నాటౌట్) మెరుపులు మెరిపించింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ వికెట్ తీయగా.. మిగతా బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన హర్మన్‌ప్రీత్ కౌర్.. ప్రణాళికలకు తగ్గట్లు రాణించలేకపోయామని చెప్పింది. 'ఈ టోర్నీలో మేం అసాధారణ ప్రదర్శన కనబర్చాం. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. కానీ కీలక ఫైనల్లో చాలా తప్పిదాలు చేశాం. అవి మా ఓటమిని శాసించాయి. మేం విధించిన లక్ష్యం పోరాడదగినదే.పవర్ ప్లేలోనే శ్రీలంకను దెబ్బతీయాలనుకున్నాం. కానీ మా ప్రణాళికలను సరిగ్గా అమలు చేయలేకపోయాం. శ్రీలంక బ్యాటర్లు సైతం అద్భుతంగా ఆడారు. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2024 నేపథ్యంలో మేం చాలా విషయా ల్లో మెరుగవ్వాలి. మేం మరింత కష్టపడాల్సిన అవసరం ఉంది. ఈ ఓటమిని మేం గుర్తుంచుకుంటాం. ఈ టోర్నీలో శ్రీలంక అద్భుతమైన క్రికెట్ ఆడింది.'అని హర్మన్‌ప్రీత్ కౌర్ చెప్పుకొచ్చింది.

## కోహ్లీ, బుమ్రా కాదు.. టెస్ట్‌ల్లో అతనే ఎక్స్‌ఫ్యాక్టర్: వరల్డ్ కప్ విన్నింగ్ కోచ్

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాపై మాజీ హెడ్ కోచ్ లాల్‌చంద్ రాజ్‌పుత్ ప్రశంసల జల్లు కురిపించాడు. టీమిండియా ఎక్స్‌ఫ్యాక్టర్ హార్దిక్ పాండ్యా అని కొనియాడాడు.అతను టెస్ట్ క్రికెట్ ఆడితే టీమిండియా మరింత పటిష్ఠం అవుతుందని చెప్పాడు.భారత్ గెలిచిన టీ20 ప్రపంచకప్ 2024లో హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్‌గా అద్భుత ప్రదర్శన కనబర్చాడు. టీ20 ప్రపంచకప్‌లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించిన హార్దిక్ పాండ్యాను.. నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సారథ్య బాధ్యతల నుంచి తప్పించాడు. అయితే ఈ నిర్ణయాన్ని లాల్‌చంద్ రాజ్‌పుత్ సమర్థించాడు.ధోనీ సారథ్యంలో తొలి టీ20 ప్రపంచకప్ 2007 గెలిచిన భారత జట్టుకు లాల్ చంద్ రాజ్‌పుత్ కోచ్‌గా వ్యవహరించాడు. తాజాగా ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హార్దిక్ పాండ్యా గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతను రెడ్ బాల్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇస్తే టీమిండియా బ్యాటింగ్, ఫీల్డింగ్, బౌలింగ్ మూడు విభాగాల్లో మరింత పటిష్ఠం అవుతుందని చెప్పాడు.'హార్దిక్ పాండ్యా మళ్లీ టెస్ట్ క్రికెట్ ఆడితే చూడాలని ఉంది. అతను మూడు విభాగాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చగలిగే సామర్థ్యం ఉన్న ఆటగాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో అతను రాణిస్తే.. టీమిండియాకు తిరుగుండదు. అతను ఓ ఆల్‌రౌండర్. నెంబర్ 6లో వచ్చి బ్యాటింగ్ చేయడంతో పాటు కొన్ని ఓవర్లు బౌలింగ్ చేయగలడు.'అని లాల్‌చంద్ రాజ్‌పుత్ చెప్పుకొచ్చాడు.2018లో చివరి సారి టెస్ట్ మ్యాచ్ ఆడిన హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ సమస్యలతో రెడ్ బాల్ ఫార్మాట్‌కు దూరంగా ఉంటున్నాడు. కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించడం మంచి నిర్ణయమేనని లాల్‌చంద్ అభిప్రాయపడ్డాడు. కెప్టెన్సీ బాధ్యతలు లేకుంటనే హార్దిక్ పాండ్యా ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా ఆడగలడని తెలిపాడు.'కోచ్ నిర్ణయానికి కట్టుబడి సెలెక్టర్లు హార్దిక్ పాండ్యాను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించి ఉంటారు. టీమిండియా మేనేజ్‌మెంట్ హార్దిక్ పాండ్యా నుంచి మెరుగైన ప్రదర్శనను ఆశిస్తుంది. కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పిస్తే అతను మరింత స్వేచ్ఛగా ఆడగలడు. బంతి, బ్యాట్‌తో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చగలడు.ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అజిత్ అగార్కర్ చేసిన వ్యాఖ్యలను నేను విన్నాను. హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ సమస్యలతో ఎక్కువగా బాధపడుతున్నాడని అతను చెప్పాడు. వారు అన్ని మ్యాచ్‌లు ఆడగలిగే కెప్టెన్ కావాలనుకున్నారు. అందుకే సూర్యకుమార్ యాదవ్‌ను సారథిగా ఎంచుకున్నా రు. కెప్టెన్‌గా అతనికి అపారమైన అనుభవం ఉంది.'అని లాల్‌చంద్ రాజ్‌పుత్ సింగ్ చెప్పుకొచ్చాడు.సునీల్ గవాస్కర్ సైతం హార్దిక్ పాండ్యా టెస్ట్‌ల్లోకి రీఎంట్రీ ఇస్తే.. టీమిండియా సునాయసంగా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను గెలుస్తుందన్నాడు.



## ఆర్చరీలో 'హార్ట్ బ్రేక్'.. భజన్ కౌర్ పోరాటం వృథా



ఒలింపిక్స్‌లో భారత మహిళా ఆర్చర్ల బృందం తీవ్రంగా నిరాశపరిచింది. ఆదివారం జరిగిన టీమ్ క్వార్టర్ ఫైనల్లో దారుణంగా ఓడింది. తమ కంటే తక్కువ ర్యాంకర్ నెదర్లాండ్స్ జట్టు చేతిలో 0-6తో కంగుతిన్నది.సీనియర్ ఆర్చర్ దీపికా కుమార్, భజన్ కౌర్, అంకిత భకత్‌లతో కూడిన భారత బృందం క్వార్టర్స్‌లో తేలిపోయింది.క్వాలిఫయింగ్ రౌండ్స్‌లో మెరిసిన అంకిత కీలక పోరులో సరిగ్గా గురి చూడలేకపోయింది. భారత ఆర్చర్లలో భజన్ కౌర్ వరుసగా 10, 9 పాయింట్లు గెలిచి ఆశలు రేపింది. కానీ, దీపిక, అంకితలు మాత్రం నిలకడగా గురి చూసి బాణం విసరలేకపోయారు.ఈ ఇద్ద రూ మరీ ఆధ్వాన్నంగా 4, 6 పాయింట్లతో అందర్నీ షాక్‌కు గురి చేశారు. మరోవైపు డచ్ త్రయం క్వింటీ రొఫ్ఫెన్, గాబి స్కొలెస్సర్, లారా వాన్ డెర్ వింకెల్ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. మూడు రౌండ్లలో వెనకబడిన భారత ఆర్చరీ త్రయం 51-52, 49-54, 48-54తో ఓటమి మూటగట్టుకుంది.

## ఒలింపిక్స్‌లో భారత్ బోణీ.. శుభాకాంక్షలు తెలిపిన నీతా అంబానీ



పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కి తొలి పతకం రావడం... మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మనుభాకర్ కాంస్యం సాధించడంతో..ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీసభ్యురాలు నీతా అంబానీ, మనుభాకర్‌కి శుభాకాంక్షలు తెలిపారు."ఎంత అపురూపమైన క్షణం! పారిస్ 2024 ఒలింపిక్స్‌లో మన అతి చిన్న వయస్కురాలైన మహిళా షూటర్ కాంస్యంతో భారత్ ఖాతా తెరిచింది. అభినందనలు మను భాకర్! ఒలింపిక్స్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో గెలుపొందిన మొదటి భారతీయ మహిళగా, అలా చేసిన మా అతి చిన్న వయస్కురాలిగా, మీరు చరిత్ర సృష్టించారు. ఈ రోజు మీ విజయం భారతదేశం అంతటా ఉన్న యువ క్రీడాకారులకు పెద్ద కలలు కనేలా, వారు అన్నింటినీ సాధించడానికి ప్రేరేపిస్తుందని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. భారత జెండాను ఎత్తుగా ఎగురవేయండి. గో ఇండియా గో మనందరినీ గర్వపడేలా చేయండి!" అని నీతా అంబానీ అభినందనలు తెలుపుతూ, ప్రోత్సహించారు.మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మను భాకర్ ఫైనల్‌లో 20 షాట్లు కొట్టి.. 211.7 పాయింట్లు సాధించారు. ఇలా ఫైనల్‌లో ముగ్గురు షూటర్లు పోటీ పడగా.. మను మూడో స్థానం దక్కించుకొని.. పతకం సాధించి, భారత్‌కి బోణీ ఇచ్చారు. మహిళళ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో తొలి రెండు స్థానాల్లో కొరియా ప్లేయర్లే నిలిచారు. వారికి గోల్డ్, సిల్వర్ మెడల్స్ దక్కాయి. భారత్ ఈసారి భారీగా పతకాలు సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి.

## సెకండ్ టీ20.. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్..

ఇండియా-శ్రీలంక జట్ల మధ్య 3 టీ-20 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా.. ఈరోజు రెండో టీ20 మ్యాచ్ జరుగుతుంది. శ్రీలంకలోని పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది.ఇందులో భాగంగా టాస్ గెలిచిన భారత్.. బౌలింగ్ ఎంచుకుంది. అయితే.. ఇప్పటికే మూడు టీ20ల్లో నిన్న జరిగిన తొలి టీ20 మ్యాచ్?లో ఇండియా విజయం సాధించింది. కాగా.. ఈ మ్యాచ్?లో గెలిచి టీ20 సిరీస్ సొంతం చేసుకోవాలని టీమిండియా చూస్తుంది. మరోవైపు.. అటు శ్రీలంక సొంతగడ్డపై మ్యాచ్?లో విజయం సాధించాలని చూస్తోంది.**ఇండియా ప్లేయింగ్ ఎలెవన్:** యశస్వి జైస్వాల్, సంజు శాంసన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్/బ్యాటర్), రియాన్ పరాగ్, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్ దీప్ సింగ్, రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్. **శ్రీలంక ప్లేయింగ్ ఎలెవన్:**పాతుమ్ నిస్సాంక, కుశాల్ మెండిస్ (వికెట్ కీపర్/బ్యాటర్), కుశాల్ పెరీరా, కమిందు మెండిస్, చరిత్ అసలంక (కెప్టెన్), దాసున్ షనక, వానిందు హసరంగా, మహేశ్ తీక్షణ, మతీష పతిరన, అసిత ఫెర్నాండో, రమేష్ మెండిస్.







## క్రేజీ రష్మిక.. రౌడీబాయ్ బంతాట.. స్వీట్ కీర్తి..

కేరళలో జరిగిన ఈవెంట్‌లో సందడి చేసింది రష్మిక. ఈ సందర్భంగా ఆకుపచ్చ చీరలో హొయలొలికించింది. హాట్ అండ్ స్వీట్ అంటూ చీరకట్టులో ఉన్న ఫొటోలను కీర్తి సురేష్ షేర్ చేసింది. ఇప్పుడెవరూ 'మీ ఫేవరెట్ రంగు ఏంటి' అని అడగరు అంటూ నలుపు రంగు దుస్తుల్లో దిగిన ఫొటోలను పంచుకుంది భూమి పెడ్నేకర్ టెన్నిస్ ఆడుతూ కనిపించాడు విజయ్ దేవరకొండ.. ఇలా ఇన్‌స్టా వేదికగా సినీ తారలు పంచుకున్న అప్‌డేట్స్ మీకోసం...రష్మిక

## ఆ విషయంలో నో చెప్పినా శ్రీకాంత్, శివాజీరాజాలు వదల్లేదు.. స్టార్ యాంకర్ వ్యాఖ్యలు వైరల్



తెలుగునాట టీవీల శకం ప్రారంభమయ్యాక చాలా మంది యాంకర్లుగా జనంలో గుర్తింపు తెచ్చుకున్నారు. సుమ, ఝాన్సీ, శిల్పా చక్రవర్తి, ఉదయభానులు ఈ కోవలో ముందున్నారు.ఈ స్టార్ యాంకర్ల లిస్ట్‌లోకే వస్తారు అనితా చౌదరి. ఓ పక్క యాంకరింగ్ చేస్తూనే సీరియల్స్‌లోనూ నటించి దుమ్ములేపారు. కస్తూరి, రుతురాగాలు, అమృతం, నాన్న వంటి ధారావాహికలు ఆమెకు మంచి పేరు తీసుకొచ్చాయి. ఈ క్రమంలో సినిమాల్లోనూ అనితకు అవకాశాలు వెల్లువెత్తాయి. సంతోషం, నువ్వే నువ్వే, మురారి, ఛత్రపతి, గురు, మన్మథుడు, ఉయ్యాల జంపాల, నిన్నే ఇష్టపడ్డాను, జాంబిరెడ్డి, కేరింత, వరుడు చిత్రాల్లో నటించారు.చివరిసారిగా కరణ్ అర్జున్ మూవీలో నటించిన అనితా చౌదరి.. ప్రస్తుతం కుటుంబంతో కలిసి విదేశాల్లో స్థిరపడ్డారు. ఈటీవీ అభిరుచి ఛానెల్‌లో ఓ ప్రోగ్రామ్ కోసం ఫారిన్‌లో స్థిరపడిన తెలుగువాళ్లని ఇంటర్వ్యూ చేసి సత్తా చాటారు. తన తోటి యాంకర్లు సుమ, ఝాన్సీ, సింగర్ సునీత, నటులు సమీర్, శివాజీరాజాలతో ఆమె సన్నిహితంగా ఉంటారు. హైదరాబాద్‌లో ఉన్నా.. ఫారిన్‌లో ఉన్నా మిత్రులతో నిత్యం టచ్‌లోనే ఉంటారు అనిత చౌదరి. ఇటీవల వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్న ఆమె తన కెరీర్, ఫ్యామిలీ తదితర అంశాలపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.తొలినాళ్లలో సీరియల్ నిర్మాణ రంగంలోనూ అడుగుపెట్టి పలు ధారావాహికలు తీశారు. అయితే నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టినందుకు పలు సందర్భాల్లో బాధపడ్డానని.. తనకు, తన ఇంట్లో వాళ్లకు తాను ప్రొడ్యూసర్‌గా మారడం ఇష్టం లేదన్నారు అనిత. నిర్మాతగా నష్టాలను ఎదుర్కొని.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యానని తెలిపారు. తాను రెండు పెద్ద ప్రమాదాల నుంచి బయటపడ్డానని అనితా చౌదరి వెల్లడించారు. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన తొలిప్రేమ, తీన్‌మార్ సినిమాలలో తనకు అవకాశం వచ్చినా.. వాటిలో నటించలేకపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇక తన ప్రేమ, పెళ్లి విషయంపైనా అనితా చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు. తన భర్త నాకొకసారి ప్రపోజ్ చేశారని.. తాను హైదరాబాద్‌ను వదిలి ఏ ఖండానికి రానని తేల్చిచెప్పేశానని అనిత తెలిపారు. తన కుటుంబంలో జరిగిన సంఘటనలతో పెళ్లిపై ఆసక్తి లేదని.. కానీ సూపర్‌స్టార్ కృష్ణను చూసిన తర్వాత ఓపీనియన్ మార్చుకున్నానని, ఆయన ఇందిర గారినీ, విజయనిర్మలను ఒకేవిధంగా చూసుకున్నారని చెప్పారు. తన తల్లి రిచ్ అని, అయినా తన తండ్రి కోసం అందరినీ వదిలేసి ఐదుగురు పిల్లలను పెంచడానికి ఎంతో కష్టపడిందని అనితా చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కష్టాలను చూసి తనకు పెళ్లిపై ఆసక్తి తగ్గిపోయిందని చెప్పారు.తన భర్త హీరో శ్రీకాంత్‌కి కజిన్ అవుతారని.. ఆయన ఓ రోజు ఫోన్ చేసి అమెరికా నుంచి తన కజిన్ వచ్చాడని, నిన్ను పెళ్లిచేసుకుంటానని చెబుతున్నాడని తెలిపారు. శివాజీరాజా కూడా తనకు నచ్చజెప్పడానికి ఎంతో ట్రై చేశాడని ఆమె వెల్లడించారు. అయితే తన అభిప్రాయం తెలుసుకోకుండా.. వాళ్ల ఇంట్లో చెప్పారా అనుకున్నానని, దాని వల్ల ఎన్నో గొడవలు కూడా అవ్వడంతో చాలా ఏళ్లు మాట్లాడుకోలేదని అనిత వెల్లడించారు. కొన్నేళ్లకు ఇద్దరి మధ్య మాటలు మొదలై .. అప్పుడు కూడా ఇంట్లోంచి బయటకొచ్చి పెళ్లి చేసుకోవడానికి తాను సిద్ధంగా లేనని చెప్పానని ఆమె గుర్తుచేసుకున్నారు. తర్వాత తమ పెళ్లి జరిగిందని అనితా చౌదరి తెలిపారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.


## 'ఉలఝ్'కు విశేష ఆదరణ.. 30 నిమిషాల్లోనే టికెట్లు ఖాళీ




**ముంబయి:** జాన్వీకపూర్ నటించిన సరికొత్త 'ఉలఝ్'. ఆగస్టు 2న ప్రేక్షకుల ముందుకురానున్న ఈ చిత్ర ట్రైలర్ ఇప్పటికే ప్రేక్షకుల్లో విశేష ఆదరణ సొంతం చేసుకుంది.తమ చిత్రంపై సినీ ప్రియులు చూపిస్తోన్న ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని చిత్రబృందం స్పెషల్ షోస్ ప్లాన్ చేసింది. ముంబయి, జైపూర్, అహ్మదాబాద్, దిల్లీ నగరాల్లో ఈ నెల 29న ప్రీమియర్స్ ప్రదర్శించనుంది. ఈ మేరకు శనివారం ప్రీమియర్ షో టికెట్లు ఆన్‌లైన్‌లో రిలీజ్ చేయగా.. సుమారు 30 నిమిషాల్లో అన్నీ అమ్ముడైపోయాయి. దీనిపై టీమ్ ఆనందం వ్యక్తం చేసింది.గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో, జాన్వీకపూర్ , రోషన్ మాథ్యులు కలిసి నటించిన చిత్రం 'ఉలఝ్' . దేశభక్తి కథాంశంతో ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ నేపథ్యంలో సాగే థ్రిల్లర్‌గా రూపొందింది. జాతీయ అవార్డు గ్రహీత సుధాన్షు సరియా దర్శకత్వం వహించగా, జంగిల్ పిక్చర్స్ సంస్థ నిర్మించింది. ఐఎఫ్ఎస్ అధికారిణి పాత్రలో జాన్వీ (సుహానా)గా కనిపించనున్నారు. రాజేష్ తైలంగ్, మెయంగ్ చాంగ్, సచిన్ ఖేడ్కర్, రాజేంద్ర గుప్తా, జితేంద్ర జోషి కీలక పాత్రలు పోషించారు. ప్రీమియర్ షోస్ గురించి జాన్వీ కపూర్ మాట్లాడుతూ... 'అభిమానుల కోసం ప్రత్యేకంగా ఉలఝ్ ప్రీమియర్స్ ప్రదర్శిస్తున్నాం. ఈ విషయాన్ని మీతో పంచుకోవడం ఆనందంగా ఉంది. విడుదలకు ముందే అభిమానుల కోసం ప్రత్యేకంగా ప్రదర్శిస్తోన్న నా మొదటి సినిమా ఇదే' అన్నారు.

## : పొట్టి బట్టలతో బరితెగించావంటూ తిట్లు.. అమలా పాల్ రియాక్షన్.!

ప్రస్తుతం 'లెవల్ క్రాస్' అనే మలయాళ మూవీ లో నటిస్తోంది అమల. ఆసిఫ్ అలీ హీరోగా నటిస్తున్నాడు. అర్ఫజ్ అయుబ్ దర్శకుడు. ప్రముఖ దర్శకుడు జీతూ జోసెఫ్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈమూవీ జులై 26వ తేదీన విడుదల కాబోతుంది. ఈ ప్రమోషన్లలో భాగంగా ఆసిఫ్ అలీ, అమలా పాల్ ఎర్నాకులం, కొచ్చిలోని సెయింట్ ఆల్బర్ట్ కాలేజీకి వెళ్లారు. అయితే అమల పొట్టి దుస్తులలో నెక్ లైన్‌తో దర్శనమిచ్చింది.ప్రస్తుతం 'లెవల్ క్రాస్' అనే మలయాళ మూవీ లో నటిస్తోంది అమల. ఆసిఫ్ అలీ హీరోగా నటిస్తున్నాడు. అర్ఫజ్ అయుబ్ దర్శకుడు. ప్రముఖ దర్శకుడు జీతూ జోసెఫ్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు.ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈమూవీ జులై 26వ తేదీన విడుదల కాబోతుంది. ఈ ప్రమోషన్లలో భాగంగా ఆసిఫ్ అలీ, అమలా పాల్ ఎర్నాకులం, కొచ్చిలోని సెయింట్ ఆల్బర్ట్ కాలేజీకి వెళ్లారు.అయితే అమల పొట్టి దుస్తులలో నెక్ లైన్‌తో దర్శనమిచ్చింది. దీనిపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్స్ వస్తున్నాయి. పొట్టి దుస్తులతో కనిపించి విద్యార్థులకు ఎలాంటి సందేశం ఇస్తున్నారని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తన డ్రెస్‌పై వస్తున్న విమర్శలపై అమలా పాల్ కాస్త సీరియస్గా రియాక్టయ్యారు. ఆ డ్రెస్‌లో తాను కంఫర్ట్ గానే ఉన్నానని అన్నారు. అమలా కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.తనకు సౌకర్యవంతంగా ఉన్న దుస్తుల్నే ధరించాను కానీ.. సరైనవా కాదా అని ఎప్పుడూ భావించలేదని చెప్పుకొచ్చారు ఈ ముద్దుగుమ్మ.ఈ ఫంక్షన్‌కి ఈ దుస్తులు సరైనది కాదని తాను ఆలోచించలేదంది. కెమెరాలు తన డ్రెస్సింగ్ స్టైల్‌ను తప్పుగా ప్రొజెక్ట్ చేసినట్లు ఉన్నాయని అన్నారు. తన కాదు.. విద్యార్థులు కూడా అసౌకర్యంగా ఏం లేరని చెప్పారు.అంతేకాదు ఏ దుస్తులు వేసుకోవాలో ఎంచుకునే ఛాయిస్ ప్రతి అమ్మాయికి ఉంటుందని.. అలా దుస్తులు వేసుకోవడంతోనే ఆత్మస్థైర్యం వస్తుందని.. ఇదే విషయం విద్యార్థులకు తన ద్వారా తెలిసిందని అనుకుంటున్నానని చెప్పారు.



## చియాన్ 63 డైరెక్టర్ ఫైనల్ అయినట్టే.. క్లారిటీ ఇచ్చేసిన విక్రమ్

విలక్షణ నటుడు ఛియాన్ విక్రమ్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి తంగలాన్. పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు.ఆగస్టు 15న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. మరోవైపు చిన్నా ఫేం ఎస్‌యూ అరుణ్‌కుమార్ 62 దర్శకత్వంలో ఛియాన్ 62ను కూడా చేస్తుండగా.. వీరధీరసూరన్ టైటిల్‌తో రాబోతుంది.దీంతోపాటు గౌతమ్ వాసు దేవ్ మీనన్ డైరెక్షన్‌లో ధ్రువ నక్షత్రం: యుద్ధ కాండంలో కూడా నటిస్తున్నాడు. పెళ్లి చూపులు ఫేం రీతూవర్మ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ సినిమాలన్నీ ట్రాక్‌పై ఉండగానే చియాన్ 63కు సంబంధించిన హింట్ ఇచ్చి అభిమానులను ఖుషీ చేస్తున్నాడు విక్రమ్. తంగలాన్ ప్రమోషనల్ ఈవెంట్‌లో విక్రమ్ మాట్లాడుతూ.. 2018 డైరెక్టర్ జ్యూడ్ ఆంథనీ జోసెఫ్‌తో నెక్ట్స్ సినిమా చర్చలు కొనసాగాయని చెప్పి.. చియాన్ 63 డైరెక్టర్ దాదాపు ఫైనల్ అయిపోయినట్టేనని క్లారిటీ ఇచ్చేశాడు విక్రమ్. రాబోయే రోజుల్లో అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఈ కామెంట్స్ చెప్పకనే చెబుతున్నాయి.హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న తంగలాన్‌లో మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగే ఘటనల నేపథ్యంలో కట్ చేసిన ట్రైలర్ విక్రమ్ థ్రిల్లింగ్, అడ్వెంచరస్ రైడ్‌గా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచుతోంది.ఇక వీరధీరసూరన్‌లో విక్రమ్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ మూవీతో వస్తున్నాడని టీజర్ చెప్పకనే చెబుతోంది.

